క్లుప్తంగా

పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి

గడప గడపలో ఎమ్మెల్యే ద్వారంపూడి



ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

కాకినాడ: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. దళారీవ్యవస్థకు దూరంగా అర్హతే ప్రాతిపదికగా పథకాలు అందిస్తున్నామని, ఎక్కడైనా పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. స్థానిక 6వ డివిజన్‌లో ఆయన శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో అందించిన ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట కౌడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జ్ కొంతం శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ బండి సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో పారిశుధ్యం అధ్వానం

కాకినాడ రూరల్: సర్పవరం ఆటోనగర్‌పై ఏపీఐఐసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆటో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బినీడి చక్రం ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోనగర్‌లో శుక్రవారం విలేకరుల ఆయన మాట్లాడుతూ నెలకు రెండు సార్లు మాత్రమే పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం లేదన్నారు. ఏటా రూ.27 లక్షలు పారిశుద్ధ్య పనులకు కడుతున్నామని, పన్నులు రూపంలో రూ.47లక్షలు కడుతున్నామన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కనీసం మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. దీనిపై ఎమ్మెల్యే కురసాల కన్నబాబు దృష్టికి తీసుకువెళతామన్నారు. అసోసియేషన్ కార్యదర్శి గీసాల సుబ్రహ్మణ్యం, కోశాధికారి లంకె రాము, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో వ్యవహరించండి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి కమలాదేవి

కాకినాడ లీగల్: పారా లీగల్ వలంటీర్లు సేవా దృక్పథంతో ప్రజలకు చట్టాలపై చైతన్యం కల్పించి, ఉచిత న్యాయ సలహాలు అందజేయాలని కాకినాడ మూడో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ పి.కమలాదేవి అన్నారు. శుక్రవారం కాకినాడ ఒకటో అదనపు సీనియర్ సివిల్ కోర్టులో మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నియమితులైన పారా లీగల్ వలంటీర్లకు రెండు రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్తింటి విశ్వేశ్వరరావు అనేక చట్టాల పై అవగాహన కల్పించారు. సీనియర్ న్యాయవాదులు కాకర్ల వెంకటేశ్వరరావు, బి.రాజేష్ పాల్గొన్నారు.

సెల్ దుకాణంలో చోరీ



కరప దుకాణంలోని సీసీ పుటేజ్‌లో కనిపిస్తు ముసుగు దొంగ

కరప: ఒక సెల్‌ఫోన్ల దుకాణంలో నాలుగు సెల్‌ఫోన్లు, రూ 4,425 చోరీకి గురయ్యాయి. స్థానిక పోలీసుల కథనం మేరకు మండలం నడకుదురులో పెండెం రాజేష్ నిర్వహిస్తున్న టెక్నోహబ్ మొబైల్ షాప్‌ను గురువారం రాత్రి మూసివేసి ఇంటికి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం దుకాణం ఉన్న ఇంటి యజమాని సిద్దన ఆంజనేయులు బయటకు వచ్చి చూసేసరికి సగం తెరచి ఉన్న షట్టర్లను చూసి రాజేష్‌కు ఇంటికి వెళ్లి సమాచారం ఇచ్చాడు. అతడు వచ్చి చూడగా రూ.19 వేలు విలువచేసే 4 మొబైల్స్, సొరుగులో ఉంచిన రూ 4,425 లు నగదు దొంగలు పట్టుకెళ్లిపోయినట్టు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ నౌడు రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరోరెండు గ్రామాల్లోనూ..

కరపలోని దేవి ఏజెన్సీస్‌లో ఒక మొబైల్‌ఫోన్, రూ.10 వేలు గురువారంరాత్రి దొంగలు అపహరించుకు పోయినట్టు యజమాని తెలిపారు. శుక్రవారం ఉదయం షాపువద్దకు వచ్చేసరికి, తాళం లేకుండా షట్టర్‌వేసి ఉంది. అనుమానం వచ్చి లోపలకెళ్లి చూసుకుంటే సొరుగులో ఉంచిన ఫోన్, రూ 10వేల నగదు కనిపించలేదు. కాగా రూ.2.5 లక్షలు విలువచేసే బంగారం పొట్లం అలాగే ఉండేసరికి ఊపిరిపీల్చుకున్నాడు. అలాగే పెనుగుదురులో ఒక కిరాణా దుకాణంలో కూడా గురువారం రాత్రి రూ.25 వేల నగదు, కిరాణాసామాన్లు అపహరించుకుపోయారు. ఈ చోరీలపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పవర్‌ఫుల్‌గా..

- జగనన్న కాలనీలకు నాణ్యమైన విద్యుత్
- రూ.6 కోట్లతో నేమాం, తిమ్మాపురం లే అవుట్ల వద్ద సబ్ స్టేషన్ల నిర్మాణం



నేమాం సబ్ స్టేషన్ వద్ద నిర్మాణంలో ఉన్న 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్

కాకినాడ రూరల్: జగనన్న కాలనీల్లో ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా కొత్తగా విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. మండలంలో నేమాం, తిమ్మాపురం గ్రామాల్లో సుమారు రూ.6 కోట్లతో 33/11 కేవీఏ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు శంకుస్థాపన చేశారు. వచ్చే నెలలో ఇవి అందుబాటులోకి రానున్నాయి. అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు నాణ్యమైన జీవితాన్నే కాదు నాణ్యమైన మౌలిక వసతులు ఇవ్వాలన్న లక్ష్యంతో వారికి ఇళ్లు ఇచ్చి నాణ్యమైన విద్యుత్ ఇచ్చే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో సుమారు 32వేల మంది పేదలకు నేమాం–3 లే అవుట్ వైఎస్ జగన్మోహనపురంలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు. ఈ లే అవుట్‌లో 3223 పట్టాలు, తిమ్మాపురం లే అవుట్‌లో 1919 పట్టాలు సుమారు 4090 ఇళ్లు మంజూరు కాగా నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి. ప్రస్తుతం వాకలపూడి, రాయుడుపాలెం సబ్ స్టేషన్లపై ఆయా కాలనీలకు విద్యుత్ సరఫరా అందుతోంది. కొత్తవి అందుబాటులోకి వస్తే లో ఓల్టేజీ సమస్య లేకుండా మెరుగ్గా సరఫరా అవుతుంది. సబ్ స్టేషన్లలో 5 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా ఆయా ప్రాంతాల్లో సుమారు 3 వేల నుంచి 10 వేల వరకు కనెక్షన్లు ఇచ్చేందుకు వీలవుతుంది.

అంతరాయం లేని విద్యుత్



నేమాం-3లోని వైఎస్ జగన్మోహనపురం లే అవుట్‌ను ఎమ్మెల్యే కన్నబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి చేశారు. రూ.3 కోట్లతో సబ్ స్టేషన్ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. త్వరలో ఇవి ప్రారంభం కానున్నాయి. పేదల ఇళ్లతో పాటు సచివాలయ భవనాల సముదాయానికి అంతరాయం లేని మెరుగైన విద్యుత్ సరఫరా అవుతుంది.

– రామదేవు సూర్యప్రకాశరావు (చిన్నా), సర్పంచ్, నేమాం

రెండు చోట్ల సబ్ స్టేషన్లు



కాకినాడ రూరల్ మండలంలో పేదల గృహ నిర్మాణాలకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం నేమాం, తిమ్మాపురం లలో 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఒక్కో సబ్ స్టేషన్‌కు రూ.3కోట్ల మంజూరయ్యాయి. సబ్ స్టేషన్ల అందుబాటులోకి వస్తే నాణమైన విద్యుత్‌ను వినియోగదారులు అందుకోవచ్చు.

– జి.ప్రసాద్, ఈఈ, ఏపీ ఈపీ డీసీఎల్, కాకినాడ

మెరుగైన బోధనకు 'స్వ-విద్య'

కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్



స్వ-విద్య పథకంపై సమీక్షిస్తున్న డాక్టర్ మహేష్‌కుమార్

కాకినాడ: ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు వీలుగా స్వ-విద్య పేరుతో నూతన విధానాన్ని అమలు చేయనున్నట్టు కమిషనర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం కార్పొరేషన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలతో ఈ అంశంపై సమీక్షించారు. స్వ-విద్య ప్రాజెక్టు ద్వారా ముందుగా ఒక పాఠశాలను ఎంపిక చేసుకుని పరిమిత సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులను నాలుగు గ్రూపులుగా ఎంపిక చేసి ప్రత్యేక తరహాలో బోధన అందిస్తామన్నారు. డాక్టర్ అమర్ ప్రాజెక్టు గురించి హెచ్‌ఎంలకు వివరించారు. ఆర్‌జేడీ నాగమణి మాట్లాడుతూ రోజువారి సబ్జెక్టులకు ఎటువంటి ఆటంకం లేకుండా పాఠశాలల పనివేళలకు ముందు, తరువాత ఈ విధానాన్ని అమలు చేస్తామన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు వెనుకబడకుండా ఉండేందుకు ఈ విధానం ఉపకరిస్తుందన్నారు.

పీహెచ్‌సీల అభివృద్ధికి చర్యలు



అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- రూ.50 లక్షలతో పండూరు పీహెచ్‌సీ అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన

కాకినాడ రూరల్: గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించేలా పండూరు పీహెచ్‌సీని అభివృద్ధి చేస్తున్నట్టు ఎమ్మెల్యే కురసాల కన్నబాబు తెలిపారు. ఈ ఆస్పత్రి వద్ద ఏపీ ఎంఎస్‌ఐడీసీ నిధులు రూ.50 లక్షలతో నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. వైద్య పరంగా మౌలిక వసతుల కల్పనకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. మూడు నెలల్లో పూర్తయ్యే ఈ బ్లాక్‌లో ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని, ఇక్కడ ఇద్దరు మహిళా వైద్యులు పనిచేస్తున్నారని, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలా చూస్తామన్నారు. అనంతరం పీహెచ్‌సీని పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ వలవల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ నందిపాటి వెంకట శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు గోపుశెట్టి బాబ్జీ, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, సొసైటీ అధ్యక్షుడు నందిపాటి సత్తిబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి వీరవెంకట సత్యనారాయణ, హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ సాన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల ద్వారా మెరుగైన సేవలు

కరప: మండల పరిధిలోని కరప, వేళంగి పీహెచ్‌సీలను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అభివృద్ధి కమిటీల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యసేవలందించాలన్నారు. పీహెచ్‌సీలకు అవసరమైన వసతులను ఎమ్మెల్యే కురసాల కన్నబాబుకు వివరించి ఏర్పాటయ్యేలా కృషిచేస్తానని అన్నారు. డివిజనల్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రజలకు వైద్యసేవలు అందించడంలో సర్పంచ్‌లు, అభివృద్ధి కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. వేళంగి సర్పంచ్ సవిలే నీలిమ, వైఎస్సార్ సీపీ నాయకుడు సవిలే రాజేష్ మాట్లాడుతూ కరప పీహెచ్‌సీ ఆధీనంలోని 12 దుకాణాలకు ఏడాది అద్దె బకాయిలు వసూలు చేయాలని, పంచాయతీలకు దోమల మందు సరఫరా చేయాలని కోరారు. పీహెచ్‌సీల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎంపికైన ఎంపీపీ శ్రీలక్ష్మి, కమిటీ సభ్యుడు, జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావులను పీహెచ్‌సీల డాక్టర్లు ఆర్.శ్రీనివాస్‌నాయక్, ఎంకే సౌజన్య సత్కరించారు. ఎంపీడీఓ కె.అప్పారావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సుబ్బారావులను సత్కరిస్తున్న వైద్యులు, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు

ప్రజలతో నిత్యం మమేకమవ్వండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

- టీడీపీ, జనసేనలను తిప్పికొట్టండి
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ద్వారంపూడి పిలుపు

కాకినాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా నిత్యం ప్రజలతో మమేకమవ్వాలని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక డి కన్వెన్షన్‌లో శుక్రవారం వైఎస్సార్ సీపీ విస్తృత సమావేశం జరిగింది. గడచిన నాలుగేళ్లలో ఎన్నో సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించామని, గడప గడపకూ వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించామని, ఇవి కాక మరెన్నో చేసిన మంచి పనులను వారికి వివరించాలని ద్వారంపూడి పార్టీ శ్రేణులకు సూచించారు. రానున్న 2024 ఎన్నికలు అత్యంత కీలకమని, మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చేలా, జగన్ సీఎం అయ్యేలా ఇప్పటి నుంచి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా పరిష్కరించేందుకు తాను అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా టీడీపీ, జనసేన వంటి పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలను అందించడం ద్వారా అర్హత ఉన్న పథకాలను వారికి అమలుచేయడమే కార్యక్రమ లక్ష్యమని అన్నారు. కౌడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ అబ్దుల్ బషీరుద్దీన్, రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి రావూరి వెంకటేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్లు చోడిపల్లి ప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

3న ఇండియన్ క్రిస్టియన్ డే



మాట్లాడుతున్న జాషువాగిరి

కాకినాడ: ఇండియన్ క్రిస్టియన్ డేను పురస్కరించుకుని మూడో తేదీన స్థానిక డి కన్వెన్షన్‌లో కుల, మతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు దడాల జాషువాగిరి చెప్పారు. ఎఫ్‌సీఐ కాలనీలోని సీవైఎఫ్ ఇంటర్నేషనల్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆ విభాగం జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు ఈ ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఎంపీ వంగా గీత, ఎమ్మెల్యే కన్నబాబుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. సీవైఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మూర్తిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లూరి కల్యాణ్, పెద్దాపురం పట్టణ అధ్యక్షుడు స్టీఫెన్ చందు, కాకినాడ నగరాధ్యక్షుడు పి.కృపావరం, కాకినాడ రూరల్ ప్రతినిధి కె.జార్జి బాబు, వివిధ జిల్లాల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

విద్యుత్ చార్జీల భారం వద్దు

కాకినాడ సిటీ: ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాలను రద్దు చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వివిధ రూపాల్లో పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ప్రజలపై భారాలు వేయొద్దని ధర్నాలో నినాదాలు చేశారు. వామపక్షాల నాయకులు ఎం రాజశేఖర్, దువ్వా శేషుబాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

లక్కరాజు సేవలు అభినందనీయం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ డాక్టర్ ప్రసాదరాజు

బాలాజీచెరువు: ప్రముఖ సంఘ సేవకురాలు లక్కరాజు శేషకుమారి సేవలు అభినందనీయమని జేఎన్‌టీయూకే వీసీ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో శుక్రవారం సంకురాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్కరాజు శేషకుమారి ఉమెన్ ఎంపవర్‌మెంట్-23 నిర్వహించారు. వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్కరాజు శేషకుమారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి పళ్లంరాజు మాట్లాడుతూ శేషకుమారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రముఖ హెరిటేజ్ యాక్టివిస్ట్ అనురాధారెడ్డి మాట్లాడుతూ ప్రతి రంగంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా సమాన అవకాశాలు కల్పించాలన్నారు. రిజిస్ట్రార్ సుమలత, లక్కరాజు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హమ్మయ్య.. చిత్తశుద్ధి చూపారు..



కార్యాలయం వద్ద చెత్తను శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ అప్పారావు, ఈఓ పీఆర్డీ శ్రీనివాసరావు

కరప: మండల అధికారులు ఎట్టకేలకు స్పందించి చెత్తశుద్ధికి చర్యలు తీసుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రహరీగోడకు ఆవల చెత్త, చెదారం పేరుకుపోయింది. ఈ సమస్యపై ఈ నెల 21న సాక్షిలో 'మండల అభివృద్ధికి అంకురార్పరణ జరిగేదిక్కడే' అనే శీర్షికన కథనం వెలువడింది. వెంటనే అధికారులు స్పందించి మండల పరిషత్ కార్యాలయం ప్రహరీ గోడ పక్కన ఉండే చెట్ల ఆకులను, తుడిపించి సగమే శుభ్రం చేయించారు. ఈ అరకొర పనులపై మళ్లీ సాక్షిలో శుక్రవారం 'చెత్తశుద్ధి సగమేనా' అనే శీర్షికన కథనం వెలువడింది. దీనిపై ఎంపీడీఓ కె.అప్పారావు, ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు స్పందించి శుక్రవారం దగ్గరుండి పంచాయతీ సిబ్బందితో కార్యాలయం ప్రహరీ గోడవద్ద పేరుకున్న చెత్త, చెదారాన్ని తొలగించారు.

సాక్షి ఇంపాక్ట్

అగ్రస్థానంలో రోటరీ డిస్ట్రిక్ట్-3020



క్లబ్ అధ్యక్షురాలు సురభి శారదను సత్కరిస్తున్న సభ్యులు

బోట్‌క్లబ్: రోటరీ డిస్ట్రిక్ట్-3020 క్లబ్ అన్ని విభాగాల్లో 28 అవార్డులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని క్లబ్ అధ్యక్షురాలు సురభి శారద అన్నారు. స్థానిక రోటరీహాల్‌లో శుక్రవారం క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదను సభ్యులు సత్కరించారు. ఇటీవల విజయనగరంలో అందుకున్న అవార్డులను ఆమె క్లబ్ సభ్యులకు చూపారు. రోటరీ గవర్నర్‌గా ఎన్నికైన కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ పోలియో ఫండ్‌కు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లబ్ కార్యదర్శి కోనాడ ప్రకాశరావు, మాజీ గవర్నర్లు కేవీఎస్ ఆంజనేయమూర్తి, ఎల్.సత్యనారాయణన్, సభ్యులు పాల్గొన్నారు.

7న శాకంబరిగా బాలాత్రిపుర సుందరి

బోట్‌క్లబ్: స్థానిక దేవాలయం వీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 7న అమ్మవారిని శాకంబరిగా అలంకరించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాజనాల విజయసారథి శుక్రవారం విలేకర్లకు తెలిపారు. అలంకరణకు అవసరమైయ్యే కూరగాయలు భక్తులు ఈ నెల 6వ తేదీ ఉదయం సమర్పించవచ్చునన్నారు.

ట్రెజరీ కాలనీ అభివృద్ధికి సహకరిస్తా

కాకినాడ: అచ్యుతాపురం రైల్వేగేటు సమీపంలోని ట్రెజరీకాలనీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ట్రెజరీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ జేడీ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ద్వారంపూడిని కలిసారు. రైల్వేలైన్ సమీపంలోని ప్రధాన రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీని ఉప్పుటేరుతో అనుసంధానం చేసే అంశాన్ని వారు ప్రస్తావించగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కాలనీలో పార్కు, షటిల్‌కోర్టులు నిర్మాణం, ఓపెన్ ఆడిటోరియం, పిల్లల క్రీడా ప్రాంగణం అభివృద్ధి, సాయిబాబా ఆలయానికి రహదారి నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు సహకరించిన ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

నేడు జగనన్న సురక్ష ప్రారంభం



కరపలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏర్పాటు చేసిన డెస్క్‌లను పరిశీలిస్తున్న ఆర్డీఓ సత్యనారాయణ



జగనన్న సురక్షపై అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల

- పాల్గొననున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే కన్నబాబు

కరప: స్థానిక గ్రామ సచివాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రారంభిస్తారని ఆర్డీఓ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎన్‌వీవీ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు. సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఎంపీడీఓ కె.అప్పారావు, గ్రామ కార్యదర్శులు వి.సునీల్‌కుమార్, ఎస్‌కే నాగేంద్రకుమార్, ఆర్‌ఐ పేపకాయల మాచర్రావు తదితరులు పాల్గొన్నారు.

మరింత మేలు

కాకినాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ మహేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం నుంచి ప్రారంభంకానున్న ఈ కార్యక్రమంపై సచివాలయ కార్యదర్శులు సురక్ష బృందం సభ్యులు, వివిధ విభాగాధిపతులతో తన కార్యాలయంలో సమీక్షించారు. నగరంలోని అన్ని సచివాలయాల్లో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాల జారీ, అర్హులకు ప్రభుత్వ పథకాల వర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శనివారం 1, 8, 15, 22, 29, 23 సచివాలయాల్లో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఎస్‌ఈ సత్యకుమారి, కార్యదర్శి ఏసుబాబు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఎంహెచ్‌వో డాక్టర్ పృథ్వీచరణ్ తదితరులు పాల్గొన్నారు.